

నేటి దినపత్రిక

సూర్య

www.suryaa.com

శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు

సోమవారం

17 నవంబర్ 2025 పేజీలు : 08


- మంత్రి డాక్టర్ పొంగూరు నారాయణ
- నెల్లూరు మూలాపేట బాలికోన్నత పాఠశాలలో జరుగుతున్న ఆధునీకరణ పనులు మంత్రి పరిశీలన
- వచ్చే విద్యా సంవత్సరానికి నెల్లూరు సిటీలో 15 ప్రభుత్వ పాఠశాలలు వీఆర్ హైస్కూల్ తరహాలో అభివృద్ధి
- గత ప్రభుత్వ తీరుపై తీవ్రస్థాయిలో మండిపడ్డ మంత్రి నారాయణ
- తమది మాటల ప్రభుత్వం కాదని, చేతల ప్రభుత్వమని స్పష్టీకరణ
- నిరుపేద కుటుంబం నుంచి వచ్చానని కష్టాలు తెలుసని, చదువులతోనే ఏదైనా సాధించవచ్చన్న మంత్రి నారాయణ
- అభివృద్ధికి ముందుకొస్తున్న దాతలకు అభినందనలు తెలిపిన మంత్రి



# నిరుపేద విద్యార్థులకు చదువును ఆస్తిగా ఇవ్వడమే లక్ష్యం

నెల్లూరు అర్బన్/క్రైమ్, మేజర్‌న్యూస్ :



నిరుపేద విద్యార్థులకు ఉచితంగా కార్పొరేట్ విద్యను ఆస్తిగా ఇవ్వడమే లక్ష్యంగా కూటమి ప్రభుత్వంలో వ్యూహాత్మక ప్రణాళికలు చేస్తున్నామని రాష్ట్ర పురపాలక పట్టణాభివృద్ధి శాఖ మంత్రి డాక్టర్ పొంగూరు నారాయణ తెలియజేశారు. నెల్లూరు మూలాపేట బాలికోన్నత పాఠశాల ఆధునీకరణ పనులను మంత్రి నారాయణ ఆదివారం పరిశీలించారు. నిర్మాణ పనులపై అధికారులకు పలు సూచనలు చేశారు. పనులు వేగంగా చేస్తున్న డీఎస్ఆర్ కంపెనీ సిబ్బందిని మంత్రి అభినందించారు. ఈ సందర్భంగా మంత్రి డాక్టర్ నారాయణ మాట్లాడుతూ.. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ప్రభుత్వ పాఠశాలల్లో దాతల సహకారంతో అధునాతన వసతులు కల్పిస్తున్నట్లు తెలియజేశారు. అయితే గత ప్రభుత్వం వీఆర్ హైస్కూల్‌ని మూసేసిందని, ఆ ప్రభుత్వానికి మూసేయటం తప్ప ఇంకేమీ తెలియదని తీవ్రస్థాయిలో మండిపడ్డారు. కానీ తాను ఎన్నికల్లో ఇచ్చిన హామీ ప్రకారం ఎన్‌సీసీతో పాటు, తన పిల్లల సహకారంతో వీఆర్సీ స్కూల్‌ని -మిగతా 2లో

## నేడు డయల్ యువర్ ఏపీఎస్పీడీసీఎల్ సీఎండీ కార్యక్రమం



నెల్లూరు, మేజర్‌న్యూస్ :

విద్యుత్ వినియోగదారుల సమస్యలను త్వరితగతిన పరిష్కరించేందుకు డయల్ యువర్ ఏపీఎస్పీడీసీఎల్ సీఎండీ కార్యక్రమాన్ని సోమవారం ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు నిర్వహిస్తున్నట్లు ఆంధ్రప్రదేశ్ సదరన్ పవర్ డిస్ట్రిబ్యూషన్ కంపెనీ లిమిటెడ్ (ఏపీఎస్పీడీసీఎల్) చైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ శివశంకర్ లోతేటి ఆదివారం ప్రకటించారు. ప్రతి సోమవారం నిర్వహించే ఈ కార్యక్రమం ద్వారా నెల్లూరు జిల్లాకు చెందిన విద్యుత్ వినియోగదారులు 8977716661 నంబరుకు కాల్ చేసి తమ విద్యుత్ సమస్యలు, సూచనలు, ఇబ్బందులను నేరుగా సీఎండీకి తెలియజేయవచ్చని తెలిపారు. వినియోగదారుల సమస్యలను అత్యవసరంగా, సమయానుసారం పరిష్కరించడానికి ఏపీఎస్పీడీసీఎల్ వైపు నుంచి సమగ్ర చర్యలు తీసుకుంటామని సీఎండీ పేర్కొన్నారు. ఈ అవకాశాన్ని జిల్లాలోని విద్యుత్ వినియోగదారులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. కార్యక్రమంతోపాటు వినియోగదారులు టోల్ ఫ్రీ నంబర్లు: 1912, 1800 425 155333 లేదా వాట్సాప్ నంబర్: 91333 31912 ద్వారా కూడా తమ విద్యుత్ సమస్యలను అధికారులకు తెలియజేయవచ్చని తెలిపారు.

## కోటి సంతకాలకు 'కాకాణి కుటుంబం మద్దతు'



2లో



## రూ.24 లక్షల వ్యయంతో నిర్మించిన పార్కు

# ప్రారంభించిన టీడీపీ నేత కోటంరెడ్డి

నెల్లూరు, మేజర్‌న్యూస్ :



నెల్లూరు రూరల్ నియోజకవర్గ పరిధిలోని 28వ డివిజన్, హౌసింగ్ బోర్డ్ కాలనీలో రూ.24లక్షల వ్యయంతో నిర్మించిన పార్కును టీడీపీ నాయకులు కోటంరెడ్డి గిరిధర్ రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కూటమి ప్రభుత్వం ఏర్పడినప్పటి నుండి ఇప్పటివరకు 28వ డివిజన్ అభివృద్ధికి 2 కోట్ల 40లక్షల రూపాయల నిధులు కేటాయించామన్నారు. ఇంత మంచి చేస్తున్న రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకు, నిరంతరం ప్రజల్లో ఉండే రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డికి ప్రజల ఆశీర్వాదాలు ఎల్లప్పుడూ ఉండాలని కోరారు. నెల్లూరు రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి ప్రత్యేక చొరవతో నెల్లూరు రూరల్ నియోజకవర్గ పరిధిలోని 26 డివిజన్‌లలో 17 ఎకరాల విస్తీర్ణం కలిగి, రూ.300 కోట్ల విలువ కలిగిన పార్కుల ప్రభుత్వ భూమిని, 6 కోట్ల 70 లక్షల రూపాయల వ్యయంతో ప్రహరీ గోడలు నిర్మించి, కబ్జాదారుల నుండి కాపాడామన్నారు. నెల్లూరు రూరల్ నియోజకవర్గ పరిధిలోని 26 డివిజన్‌లలో -మిగతా 2లో

## 'సండే మార్కెట్' సమస్యకు

# శాశ్వత పరిష్కారానికి ప్రణాళికలు

- సండే మార్కెట్‌ను పరిశీలించిన మంత్రి డాక్టర్ పొంగూరు నారాయణ
- వర్షాల సమయంలో నీరు నిలిచి తీవ్ర ఇబ్బందులు పడుతున్న సండే మార్కెట్ వ్యాపారస్తులు
- సండే మార్కెట్ రోడ్డు ఎత్తు పెంచే పనులు సోమవారం నుంచి ప్రారంభం
- అభివృద్ధికి ఆక్రమణదారులు సహకరించాలి
- డ్రైన్లు పూడిపోవడమే వర్షపు నీటి నిల్వకు కారణం
- రూ.165 కోట్లతో తిరిగి అండర్ గ్రౌండ్ డ్రైనేజీ పనులు ప్రారంభం



**నెల్లూరు అర్బన్/క్రైమ్, మేజర్‌న్యూస్ :** నెల్లూరు సండే మార్కెట్ ప్రాంతంలో రోడ్డు ఎత్తును పెంచే పనులను సోమవారం నుండి ప్రారంభిస్తున్నట్లు రాష్ట్ర పురపాలక పట్టణాభివృద్ధి శాఖ మంత్రి డాక్టర్ పొంగూరు నారాయణ తెలిపారు. సండే మార్కెట్ ప్రాంతాన్ని మంత్రి ఆకస్మికంగా ఆదివారం పరిశీలించారు. వీధి వీధి తిరిగి రోడ్ల స్థితిని, డ్రైన్ల పరిస్థితిని తనిఖీ చేసి అధికారులను అడిగి తెలుసుకున్నారు. దుకాణదారుల సమస్యలను ఆరా తీశారు. డ్రైనేజీ సమస్య శాశ్వత పరిష్కారానికి ప్రణాళిక సిద్ధం చేయాలని అధికారులను ఆదేశించారు. ఈ సందర్భంగా మంత్రి డాక్టర్ పొంగూరు నారాయణ మాట్లాడుతూ.. వర్షాలు వస్తే నెల్లూరు సండే మార్కెట్ ప్రాంతంలో నీళ్లు నిలబడుతున్నాయన్న సమస్య ఉందన్నారు. దీంతో వ్యాపారులు, ప్రజలు ఇబ్బంది పడుతున్నారని తెలిపారు. ఇక్కడ డ్రైన్స్ మూసుకుపోవటమే ప్రధాన కారణమని స్థానిక టీడీపీ నేతలు తన దృష్టికి తెచ్చారన్నారు. అందుకే పరిశీలించేందుకు వచ్చానని తెలిపారు. క్షేత్రస్థాయిలో పరిశీలన అనంతరం డ్రైన్లపై ఆక్రమణల వల్లే ఇబ్బందికర పరిస్థితి ఉందని గుర్తించామని చెప్పారు. ఉయ్యాల, రామిరెడ్డి, మల్లప్ప, గచ్చు కెనాల్స్ బ్రాంచ్ కాలువలను వెడల్పు చేయాలన్నారు. ఇందుకోసం కాలువలపై ఆక్రమణలు తొలగించాల్సి ఉందన్నారు. కాలవల వద్ద ఆక్రమణదారులు సహకరించాలని సూచించారు. ఆక్రమణదారుల్లో పేదలు ఉంటే ప్రత్యామ్నాయం చూపుతామని హామీ ఇచ్చారు. ఎవ్వరినీ ఇబ్బంది పెట్టమని మంత్రి భరోసా ఇచ్చారు. అలా ఆక్రమణదారులు సహకరించకుంటే రానున్న రోజుల్లో నెల్లూరు సిటీకి ముంపు ప్రమాదం తప్పదన్నారు. సమస్య శాశ్వత పరిష్కారానికి ప్రణాళిక సిద్ధం చేయమని అధికారులను ఆదేశించినట్లు చెప్పారు. సండే మార్కెట్ ప్రాంతంలో రోడ్డు ఎత్తును పెంచే పనులు సోమవారం నుంచే ప్రారంభిస్తామన్నారు. సుబ్రహ్మణ్యంస్వామి ఆలయం వద్ద ఉన్న డ్రైన్ల మరమ్మత్తులు కూడా చేస్తామని తెలిపారు. గత ప్రభుత్వం అండర్ గ్రౌండ్ డ్రైనేజీ పనులను నిలిపేసిందని మండిపడ్డారు. రూ.165 కోట్లతో తిరిగి వాటిని ప్రారంభించామన్నారు. నెల్లూరును దోమల రహిత నగరంగా తీర్చిదిద్దుతామని మంత్రి నారాయణ స్పష్టం చేశారు. కార్యక్రమంలో కమిషనర్ నందన్‌తోపాటు మాజీ మున్సిపల్ చైర్‌పర్సన్ తాళ్లపాక అనురాధ, 44 డివిజన్ ప్రెసిడెంట్ ఏడుకొండలు, 45వ డివిజన్ ప్రెసిడెంట్ సుజన్, 46వ డివిజన్ ప్రెసిడెంట్ మహేంద్ర, టీడీపీ ముఖ్య నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## విరువూరులో కోటి సంతకాల ముగింపు సభ



**పొదలకూరు, మేజర్‌న్యూస్ :** ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ప్రభుత్వ మెడికల్ కళాశాలలను ప్రవేట్‌పరం చేయడాన్ని నిరసిస్తూ.. వైఎస్ఆర్సిపి చేపట్టిన కోటి సంతకాల సేకరణ ముగింపు సభ సర్వేపల్లి నియోజకవర్గంలో పొదలకూరు మండలం విరువూరులో ఆదివారం సాయంత్రం జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న మాజీ మంత్రి, వైసీపీ నెల్లూరు జిల్లా అధ్యక్షులు కాకాణి గోవర్ధన్ రెడ్డి మాట్లాడుతూ.. ప్రభుత్వ మెడికల్ కళాశాలలను ప్రవేట్‌పరం చేయడాన్ని నిరసిస్తూ వైఎస్ఆర్సిపి చేపట్టిన కోటి సంతకాల సేకరణకు సర్వేపల్లి నియోజకవర్గంలో విశేష స్పందన లభించిందన్నారు. పేద విద్యార్థులకు వైద్య విద్యను దూరం చేయాలనేది కూటమి ప్రభుత్వ కుట్రలో భాగమే మెడికల్ కళాశాలల ప్రైవేటీకరణ అని విమర్శించారు. సంక్షేమ పథకాల హామీలతో అధికారంలోకి వచ్చిన చంద్రబాబు హామీలను అమలు చేయడంలో విఫలమయ్యారని ఆరోపించారు. బాబు షూరిటీ భవిష్యత్ గ్యారెంటీ అనే నినాదాన్ని ఎన్నికల ముందు జనంలోకి తీసుకెళ్లిన బాబు ఎన్నికల తర్వాత బాబు షూరిటీ మోసం గ్యారంటీ అన్నట్లుగా పాలన సాగిస్తున్నారని ఘాటుగా విమర్శించారు. హిందూపురంలో వైసీపీ కార్యాలయంపై దాడి చేశారని, ఈరోజు టైం మీది నడుస్తోందని అనుకుంటున్నారని, పాపాలు శాపాలై కాలం తిరగబడిన రోజు గ్రామాలు వదిలి వెళ్లాల్సి వస్తుంది.. ఖబర్దార్ అని హెచ్చరించారు. ఫ్యాను ఐదులో పెడితే గాలికి ఎగిరిపోయే సోమిరెడ్డి మాటలు కోటలు దాటుతున్నాయన్నారు. స్వాతంత్ర్యం వచ్చిన తర్వాత యూరియాకు పరిమితులు పెట్టిన దాఖలాలు ఎన్నడైనా ఉన్నాయా.. అని ప్రశ్నించారు. పరిమితులు మించి వ్యవహరిస్తున్న అధికారులను తమ పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత శంకరగిరి మాన్యాలు పట్టిస్తామని హెచ్చరించారు. కోటి సంతకాల ముగింపు సభలో పాల్గొనేందుకు విరువూరుకు విచ్చేసిన కాకాణికి మాజీ సర్పంచ్, వైఎస్ఆర్సిపి సర్వేపల్లి నియోజకవర్గ బూత్ కమిటీ కన్వీనర్ బచ్చల సురేష్ కుమార్ రెడ్డి ఆధ్వర్యంలో గ్రామస్తులు మోటార్ బైక్‌ల ర్యాలీ నిర్వహించి పూలతో ఘన స్వాగతం పలికారు. కార్యక్రమంలో వైసిపి మహిళా విభాగం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ కాకాణి పూజిత, వైసిపి నాయకులు గోగిరెడ్డి గోపాల్ రెడ్డి, మందల వెంకట శేషయ్య, రావుల ఇంద్రసేన్ గౌడ్, దశకంఠాద్రి శర్మ, వాకాటి శ్రీనివాసులు రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## నిరుపేద విద్యార్థులకు

## చదువును ఆస్తిగా ఇవ్వడమే లక్ష్యం

(మొదటి పేజీ తరువాయి)

అంతర్జాతీయ ప్రమాణాలతో తీర్చిదిద్ది ప్రారంభించామని తెలియజేశారు. విఆర్‌ఎంసి హైస్కూల్‌కు సీఎస్ఆర్ ఫండ్స్ కింద కోటి ఇరవై లక్షల విలువ చేసే 4 బస్సులను యూనియన్ బ్యాంకు అందచేసిందన్నారు. విఆర్ ఎంసి స్కూల్ స్ఫూర్తితో మూలాపేట స్కూల్‌ని డీఎస్ ఆర్ కనస్ట్రక్షన్స్ అధినేత సుధాకర్ రెడ్డి దత్తత తీసుకొన్నారని తెలిపారు. 40 వేల చదరపు అడుగుల్లో అద్భుతమైన నిర్మాణం చేస్తున్నారన్నారు. రెండు ఫ్లోర్‌ల నిర్మాణం పూర్తయిందని, నర్సరీ నుంచి పదో తరగతి వరకు పేద పిల్లలకు కార్పొరేట్ విద్య అందిస్తామని స్పష్టం చేశారు. అత్యాధునిక పరికరాలతో ప్లే గ్రౌండ్ సిద్ధం చేస్తున్నారని చెప్పారు. వచ్చే విద్యా సంవత్సరానికి వీఆర్సీని మించిన వసతులతో ప్రారంభిస్తామన్నారు. సిటీలోని 15 హైస్కూల్స్‌ని దాతల సహకారంతో వీఆర్సీ తరహాలో సిద్ధం చేస్తామని తెలియజేశారు. సిటీలోని 15 వేల మంది పేద పిల్లలకి ఉచితంగా కార్పొరేట్ విద్య అందించాలన్నదే లక్ష్యం అని స్పష్టం చేశారు. ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి, రాజ్యసభ సభ్యులు బీదా మస్తాన్ రావు, జిగ్మా కంపెనీ, టీవీఎస్ కంపెనీ, రెడ్డి లాబ్స్, ఏఎంఆర్ కంపెనీలు స్కూల్స్ దత్తతకు ముందుకొచ్చారన్నారు. ప్రభుత్వ పాఠశాల అభివృద్ధికి ముందుకొస్తున్న దాతలకు మంత్రి అభినందనలు తెలిపారు. పేద కుటుంబం నుంచి వచ్చిన తనకు కష్టాలు తెలుసు కాబట్టే పేద పిల్లలకు ఉచితంగా మెరుగైన విద్యను ఆస్తిగా ఇవ్వాలని సంకల్పించామన్నారు. ఒక్క స్కూల్‌కి హామీ ఇచ్చి 15 స్కూల్స్‌ని అభివృద్ధి చేస్తున్నామని తెలిపారు. నారాయణ స్కూల్స్ కంటే మెరుగ్గా 15 హైస్కూల్స్‌ని తీర్చి దిద్దుతామన్నారు. మాది మాటల ప్రభుత్వం కాదని, చేతల ప్రభుత్వమని మంత్రి నారాయణ స్పష్టం చేశారు. కార్యక్రమంలో కమిషనర్ నందతోపాటు 39, 40 డివిజన్‌ల క్లస్టర్ ఇంచార్జి అన్నంగి ప్రసాద్, డివిజన్ అధ్యక్షుడు మనోహర్, జనరల్ సెక్రటరీ గౌతమ్ మధుసూదన్ రెడ్డి, 40 డివిజన్ అధ్యక్షుడు గండవరం నాని, యూనిట్ ఇంచార్జి అమ్మని, టీడీపీ నేతలు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## రూ.24 లక్షల వ్యయంతో నిర్మించిన పార్కు



(మొదటి పేజీ తరువాయి)

పార్కులలో 35 లక్షల రూపాయలతో 2370 మొక్కలు నాటే కార్యక్రమానికి శ్రీకారం చుట్టామని, స్థానిక ప్రజల అందరూ మొక్కలు నాటి వాటిని సంరక్షించాల్సిన బాధ్యత మనందరిపై ఉందన్నారు. పార్కుల అభివృద్ధిలో కూడా స్థానిక ప్రజలు, వాకర్స్ అసోసియేషన్, రెసిడెన్షియల్ వెల్ఫేర్ అసోసియేషన్స్, ప్రజా సంఘాలు పాలుపంచుకోవాలని కోరారు. కార్యక్రమంలో కో క్లస్టర్ ఇంచార్జ్ తిప్పిరెడ్డి మమతారెడ్డి, 28వ డివిజన్ కార్పొరేటర్ చెక్క అహల్య, 28వ డివిజన్ టిడిపి అధ్యక్షుడు చెక్క సాయి సునీల్, నెల్లూరు రూరల్ నియోజకవర్గ టిడిపి మహిళా అధ్యక్షురాలు తోట శోభా రాణి, టిడిపి నాయకులు దొరబాబు, మునిశేఖర్‌నాయుడు, మాలేపటి వెంకటేశ్వర్లు నాయుడు, రఘురామ్, తోట దామోదర్, కాసా వరప్రసాద్ నాయుడు, తులసి, కృష్ణ, శ్రీధర్, శ్రీనివాసులు నాయుడు, తిరుపతి నాయుడు, వెంకటేశ్వర్లు చౌదరి, రమాకాంత్ నారాయణ రెడ్డి, రవితేజ, మోహన్, పుష్పరాజ్, శివ, కుమార్, స్థానిక ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## కోటి సంతకాలకు 'కాకాణి కుటుంబం మద్దతు'



**నెల్లూరు, మేజర్‌న్యూస్ :** మాజీ ముఖ్యమంత్రి వైయస్.జగన్మోహన్ రెడ్డి పిలుపు మేరకు మెడికల్ కళాశాలల ప్రైవేటీకరణకు నిరసనగా.. సర్వేపల్లి నియోజకవర్గంలో కోటి సంతకాల సేకరణ కార్యక్రమం దిగ్విజయంగా పూర్తి చేసుకుంది. పొదలకూరు మండలం విరువూరు గ్రామంలో ముగింపు సభ ఆదివారం జరుగుతున్న సందర్భంగా.. మాజీ మంత్రి, ఉమ్మడి నెల్లూరు జిల్లా వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు డాక్టర్ కాకాణి గోవర్ధన్ రెడ్డి కుటుంబ సభ్యులు తమ సంపూర్ణ మద్దతును తెలియజేసి.. కోటి సంతకాల సేకరణ కార్యక్రమంలో భాగస్వాములయ్యారు. గోవర్ధన్ రెడ్డి మాతృమూర్తి లక్ష్మీకాంతమ్మ, భార్య కాకాణి విజితమ్మ, కుమార్తె సుచిత్ర, అల్లుడు డాక్టర్ బద్వేలు అశ్వంత్ కృష్ణారెడ్డి, సోదరీమణులు, సమీప బంధువులు మోహినమ్మ, దేవిరెడ్డి రాఘవరెడ్డి, తనుజమ్మ, వాకాటి ద్వారాకానాథ్ రెడ్డి, పెద్దిరెడ్డి వెంకటేశ్వర్లు రెడ్డి, కాటంరెడ్డి ధనుష్, కాటంరెడ్డి ప్రతిమమ్మ, హెచ్.సుధావల్లి, పి.హరితా రెడ్డి, పి.అభిజ్ఞ రెడ్డి, డి.స్వాతమ్మ, డి.సౌమ్యమ్మ, వేణుంబాక సుమంత్ రెడ్డి మెడికల్ కళాశాలల ప్రైవేటీకరణకు నిరసనగా.. కోటి సంతకాల సేకరణ కార్యక్రమంలో భాగంగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర గవర్నర్‌కు అందజేయనున్న నిరసన పత్రాలపై సంతకాలు చేసి వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర మహిళా విభాగం వర్కింగ్ ప్రెసిడెంట్ కాకాణి పూజితమ్మకు అందజేశారు.



# వైభవంగా కాప్స్ రాక్స్ కార్తీక మాస వన భోజనాలు



- రెండు కోట్ల రూపాయలతో బలిజ భవన్ అభివృద్ధి
- ఐక్యమత్యంగా ఉంటే అందరికీ మంచిది
- మున్సిపల్ శాఖా మాత్యులు పొంగూరు నారాయణ



**నెల్లూరు సిటీ, మేజర్‌న్యూస్ :** కోటి రూపాయల సొంత నిధుల నుండి మరో కోటి రూపాయలు సీఎస్ఆర్ నిధుల నుంచి కేటాయించి బలిజ భవన్ ఆధునికరించనున్నామని నెల్లూరు సిటీ ఎమ్మెల్యే, మున్సిపల్ శాఖా మాత్యులు పొంగూరు నారాయణ పేర్కొన్నారు. గత ఐదు సంవత్సరాల నుంచి ప్రతిష్టాత్మకంగా కాప్స్ రాక్స్ ఆర్గనైజేషన్లో జరుగుతున్న వనభోజనాల కార్యక్రమం ఈ ఆదివారం నెల్లూరు బలిజ భవన్లో వైభవంగా జరిగింది. ముఖ్య అతిథులుగా మున్సిపల్ శాఖా మంత్రి పొంగూరు నారాయణ, వారి సతీమణి రమాదేవితోపాటు కాపు కమ్యూనిటీలో నామినేటెడ్ పదవులు పొందిన పలువురు కాపులను సత్కరిస్తూ వేడుకగా జరిగింది. ఈ కార్యక్రమంలో వేలాదిగా బలిజలు సాంస్కృతిక కార్యక్రమాలతోపాటు రుద్ర హెూమం శివలింగ అభిషేకంలో పాల్గొన్నారు. గతంలో నారాయణ అధికారంలో మూడు ఎకరాల 20 సెంట్లు ప్రభుత్వ భూమిని బలిజ భవన్‌కి కేటాయించి, కోటి రూపాయల సొంత నిధుల నుంచి ఫండ్ ఇచ్చిన సంగతి విజేతమే. దానికి అదనంగా ఈరోజు సొంత నిధుల నుంచి కోటి రూపాయలు సిఎస్ఆర్ నిధుల నుంచి కోటి రూపాయలు కేటాయించి బలిజ భవన్ అభివృద్ధి చేసి పేదల వివాహాది శుభకార్యాలకు జరుపుకునే విధంగా ఒక కమిటీని రూపొందిస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమం కాప్రాక్స్ నెల్లూరు జిల్లా అడ్మిన్ పసుపర్తి కిషోర్, బావిశెట్టి కిషోర్, గునుకుల కిషోర్, నాగళ్ళ కృష్ణ, పవన్ కుమార్, రమేష్, జగదీష్, పవన్ కుమార్, కోటేశ్వర్రావు, పీఠాదిపతులు శ్రీ రాజరాజేశ్వరానంద స్వామి, బలిజ బంధువులతో వైభవంగా సాగింది.















## కాపు భవన్‌కి మరో కోటి ప్రకటించిన మంత్రి నారాయణ



**నెల్లూరు అర్బన్/క్రైం, మేజర్‌న్యూస్ :** అసంపూర్తిగా ఉన్న కాపు భవనాన్ని పూర్తి చేస్తానని మంత్రి పొంగూరు నారాయణ హామీ ఇచ్చారు. దాని అభివృద్ధికి తన పిల్లలు కోటి రూపాయలు ఇస్తారని ఆయన ప్రకటించారు. దాంతోపాటు సిఎస్ఆర్ ఫండ్స్ ద్వారా మరో కోటి రూపాయలు ఇప్పిస్తున్నట్లు స్పష్టం చేశారు. ఆ చెక్కును జిల్లా కలెక్టర్కు అందజేస్తానని వివరించారు. కాపు భవన్‌లో జరిగిన కార్తీక వనభోజనాల కార్యక్రమంలో సతీమణి రమాదేవితో కలిసి ఆదివారం ఆయన పాల్గొన్నారు. మంత్రి దంపతులకు కాప్స్ రాక్స్ ప్రతినిధులు ఘన స్వాగతం పలికారు. కాపు భవన్‌లో ఏర్పాటు చేసిన శివలింగాన్ని దర్శించిన మంత్రి దంపతులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం మంత్రి నారాయణ మీడియాతో మాట్లాడారు. 2014లోనే కాపు భవన్ కు మూడున్నర ఎకరాల స్థల సేకరణ చేసి భవన నిర్మాణానికి నిధులు విడుదల చేశామన్నారు. అప్పట్లోనే తన కుటుంబం తరఫున కాపు భవనానికి కోటి రూపాయలు విరాళంగా ఇచ్చినట్లు గుర్తు చేశారు.అయితే గత ప్రభుత్వం కాపు భవన్ బీసీ భవన్‌లను నిర్లక్ష్యం చేసిందని, ప్రస్తుతం కాపు భవన చూస్తే బాదేస్తుందని నారాయణ వ్యాఖ్యానించారు. కాపు భవన్ మరమతులకు 60 లక్షలు అవుతుందని, మౌలిక వసతుల కల్పనకు కృషి చేస్తానన్నారు. కాపు భవన్ అభివృద్ధి కమిటీని ఏర్పాటు చేస్తామని ఈ సందర్భంగా స్పష్టం చేశారు. రాష్ట్రంలో అత్యధిక శాతం ఉన్న బలిజ కాపు కులస్తులు ఐక్యంగా ఉండాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కాప్స్ రాక్స్ నెల్లూరు జిల్లా అడ్మిన్ పశుపతి కిషోర్, బావిశెట్టి కిషోర్, గునుకుల కిషోర్, పీఠాధిపతులు శ్రీ రాజరాజేశ్వరానంద స్వామి, తదితరులు పాల్గొన్నారు.

## గ్రంథాలయాన్ని సద్వినియోగపరచుకోండి



**వింజమూరు, మేజర్‌న్యూస్ :** జ్ఞాన బాండాగరంగా పేరు పొందిన గ్రంథాలయాన్ని విద్యార్థులు సద్వినియోగపరుచుకోవాలని తులసి రామ్ రెడ్డి తెలిపారు. 58వ గ్రంథాలయ వారోత్సవాల్లో భాగంగా మూడవరోజు గ్రంథాలయ వ్యవస్థాక వ్యక్తులకు నివాళులర్పించారు గ్రంథాలయ అధికారి జ్యోతి కొండయ్య ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథులుగా ప్రభుత్వ ఉపాధ్యాయులు తులసి రామ్‌రెడ్డి హాజరయ్యారు. ముందుగా అయ్యంకి వెంకట్రామయ్య పాతూరు నాగభూషణం ఎస్సార్ రంగనాథన్ చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ.. గ్రంథాలయాలలో అమోఘమైన జ్ఞానం నిక్షిప్తమై ఉందని దానిని వెలిగి తీసుకొని మనం ఉపయోగించుకోవాలన్నారు మేదావులందరూ గ్రంథాలయాల ద్వారా ఎంతో గొప్ప జ్ఞానాన్ని సంపాదించుకున్నారన్నారు. మహాత్మాగాంధీ సర్దార్ వల్లభాయ్ పటేల్ సుభాష్ చంద్రబోస్ లాంటి మహనీయులు ఎందరో గ్రంథాలయాల ద్వారానే మేధావులయ్యారన్నారు. మనం కూడా ఈ గ్రంథాలయాలను ఉపయోగించుకొని తద్వారా గొప్ప జ్ఞానాన్ని పొందాలన్నారు. విద్యార్థి దశ నుంచే మంచి పుస్తకాలను చదవడం అలవాటు చేసుకోవాలని తద్వారా మనకు ఎంతో జ్ఞానం వస్తుందని తెలిపారు. మంచి పుస్తకాలు చదవడం వలన క్రమశిక్షణ జీవితం గడపగలమని మహనీయుల యొక్క చరిత్రను చదివితే వారి బాటలో నడిచే అవకాశం ఉంటుందన్నారు. వారి ఆశయాలను ఆదర్శాలను మనం పాటించి గొప్ప వ్యక్తులుగా ఎదగాలన్నారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు ఉన్నారు.

# మండల ఆర్యవైశ్య ఆధ్వర్యంలో కార్తీక సమారాధన

**కావలి, మేజర్‌న్యూస్ :** కావలి మండల ఆర్యవైశ్య సంఘం కార్తిక మన సమారాధన కార్యక్రమాన్ని కావలి పట్టణం మంగమూరు వనమిత్రలో ఆర్యవైశ్య కావలి పట్టణ అధ్యక్షులు తట్వర్తి రమేష్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. అంగరంగ వైభవముగా జరిగినది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా కావలి ఎమ్మెల్యే కావ్య కృష్ణారెడ్డి హాజరయ్యారు. అనంతరం నాయకులు వారికి ఘనంగా స్వాగతం పలికారు. ఎమ్మెల్యే పూజా కార్యక్రమంలో పాల్గొన్నారు. పెనుగొండ పీఠాధిపతులు బాల స్వామీజీ చేతుల మీదుగా ప్రత్యేక పూజలు నిర్వహించి స్వామి వారి ఆశీస్సులను అందుకున్నారు. కావలి నియోజకవర్గ ప్రజలు సంతోషంతోను ఉండాలని స్వామివారిని కోరుకున్నారు. పెనుగొండ పీఠాధిపతుల పతి బాల స్వామీజీ పాల్గొని శివ పూజా కార్యక్రమాన్ని విశిష్టమైన వేదమంత్రోత్సవాల మధ్య శివలింగాభిషేకం, దీపారాధన కార్యక్రమం భక్తులకు ఆధ్యాత్మిక అనుభూతిని కలిగించాయి. భక్తులతో కలిసి



కోటి దీపోత్సవ కార్యక్రమాన్ని ఎమ్మెల్యే కావ్య ప్రారంభించారు. అధికారులతో కలిసి కార్తీకమాసం సందర్భంగా వనమిత్రులు చెట్లు నాటే కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. చిన్నారుల ప్రదర్శన నృత్యాలు, సాంస్కృతిక ప్రదర్శనలు వీక్షించిన వారిని అలరించాయి. ఆర్యవైశ్యుల కార్తిక మహోత్సవాన్ని అంగరంగ వైభవంగా నిర్వహించిన ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు తటవర్తి రమేష్, వారి బృందాన్ని ఎమ్మెల్యే అభినందించారు. ఈ కార్యక్రమం ప్రారంభం నుంచి ముగింపు వరకు భక్తి వాతావరణంలో భారీ జన సందడి మధ్య విజయవంతంగా జరిగినది. వనమిత్ర ప్రాంగణం కార్తీక మాసానికి తగిన ఆధ్యాత్మిక వాతావరణంలో సందడి చేసింది. వేలాదిమంది ఆర్యవైశ్య కుటుంబ సభ్యులు, పెద్దలు, మహిళలు, చిన్నారులు ఈ కార్యక్రమానికి భారీగా హాజరై విజయవంతం చేశారు.

# ఏటీఎస్ సెంటర్‌ను రద్దు చేయాలి : సీఐటీయు



**సైదాపురం, మేజర్‌న్యూస్ :** సైదాపురం మండలంలో నెల్లూరు జిల్లా ఆటో కార్మిక సంఘం ఆటో యూనియన్ కమిటీని ఎన్నుకోవడం జరిగింది. ఈ సందర్భంగా సీఐటీయు నాయకులు పి.శ్రీనివాసులు మాట్లాడుతూ.. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు రవాణా రంగంపై జీవిస్తున్న ఆటో కార్మికుల కడుపు కొడుతున్నారని కేంద్ర ప్రభుత్వం మోటార్ వెహికల్ చట్టాన్ని సవరణ చట్ట బిల్లును తీసుకుని వచ్చి రవాణా కార్మికుల కడుపు కొట్టే విధంగా ఈ బిల్లు ఉందని తెలియజేశారు రవాణా రంగంలో వివిధ రకాల సేవలను ప్రైవేటు వ్యక్తులు చేతులు పెట్టడం సరికాదని తెలియజేశారు. ఈ చెట్టు వలన సెన్సార్ సిస్టంని ప్రైవేటు వ్యక్తులు చేతిలో పెట్టారు దీనివలన ప్రైవేటు వ్యక్తులు ప్రైవేటు ఏజెన్సీ లు కార్మికుల జోబీలను కొడుతున్నాయి మధ్యలో దళారీలు వ్యవస్థ ఏర్పడింది. దీనివలన రవాణా రంగంలో పనిచేస్తున్న అనేక రకాల కార్మికులు ఇబ్బంది పడుతున్నారు. వెంటనే ఏటీఎస్ సెంటర్లను రద్దు చేయాలని తెలియజేశారు. అనంతరం సైదాపురం మండల కేంద్రంలో శ్రీ వెంకటేశ్వర స్వామి ఆటో యూనియన్ కమిటీని ఎన్నుకోవడం జరిగింది ఆటో యూనియన్ కమిటీను 18 మందితో ఎన్నుకోవడం జరిగింది. అధ్యక్షుడిగా కొండి పాకు పెంచలయ్య, కార్యదర్శిగా కుంచం రత్న గిరీ, ఉపాధ్యక్షుడిగా మగ్గం హేమంత్ కుమార్, సహాయ కార్యదర్శిగా చలపతి, రవీంద్ర గౌరవ అధ్యక్షుడిగా చింతగుంట శ్రీనివాస్, ఎన్నికయ్యారు.

# ఆమంచర్ల గ్రామంలో రచ్చబండ కార్యక్రమం

**నెల్లూరు రూరల్, మేజర్‌న్యూస్ :** మాజీ ముఖ్యమంత్రి, వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వైయస్ జగన్ మోహన్ రెడ్డి పిలుపు మేరకు, వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నెల్లూరు రూరల్ నియోజకవర్గ సమన్వయకర్త ఆనం విజయకుమార్ రెడ్డి ఆధ్వర్యంలో ప్రభుత్వ మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా కోటి సంతకాల సేకరణ కార్యక్రమంలో భాగంగా నెల్లూరు రూరల్ నియోజకవర్గం, నెల్లూరు రూరల్ మండలం ఆమంచర్ల గ్రామంలో రచ్చబండ కార్యక్రమం నిర్వహించి ప్రజా ఉద్యమం సంతకాల సేకరణ కార్యక్రమం ఆమంచర్ల గ్రామ నాయకులు, కార్యకర్తలతో కలిసి సేకరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మలిరెడ్డి కోటారెడ్డి, నెల్లూరు రూరల్ మండల అధ్యక్షుడు పుచ్చలపల్లి రాంప్రసాద్ రెడ్డి, నెల్లూరు నగర అధ్యక్షుడు బొబ్బల శ్రీనివాస్ యాదవ్, జిల్లా పంచాయతీరాజ్ సెక్రెటరీ వేమిరెడ్డి హరి శివారెడ్డి,



నెల్లూరు రూరల్ నియోజకవర్గ ట్రేడ్ యూనియన్ అధ్యక్షుడు చెన్నారెడ్డి నవీన్ కుమార్ రెడ్డి, మాజీ ఎంపీటీసీ సభ్యులు చెన్నారెడ్డి ప్రభాకర్ రెడ్డి, ఆమంచర్ల గ్రామ ఎంపీటీసీ సభ్యులు చింత సురేందర్ రెడ్డి, కొమ్మి శివాజీ నాయుడు, బెల్లంకొండ పెంచలయ్య, పులిచెర్ల రఘురాం రెడ్డి, చింత వెంకటరామిరెడ్డి, మందల నరసింహులు, కొమ్మి వెంకటేశ్వర్లు, కాట గోపాల్ రెడ్డి, రాపూర్ మహేంద్ర, చింత శ్రీనివాసులు రెడ్డి, షేక్ రసూల్ తదితరులు పాల్గొన్నారు.

## కాపుల కార్తీక వనభోజనం మహోత్సవం



**కావలి, మేజర్‌న్యూస్ :** ఆదివారం కావలి పట్టణంలోని ఏటూరి రామిరెడ్డి తోటలో కాపుల కార్తీక వనభోజనం మహోత్సవం అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా కావలి ఎమ్మెల్యే కావ్య కృష్ణారెడ్డి హాజరయ్యారు. వారికి ఆహ్వాన కమిటీ ఘనంగా స్వాగతం పలికారు. అనంతరం ఎమ్మెల్యే చేతుల మీదుగా జ్యోతి ప్రజ్వలన జరిగింది. అనంతరం చిన్నారులు నృత్యాలు, సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి పలు రంగాల్లో విశిష్ట ప్రతిభ కనబరిచిన విద్యార్థిని విద్యార్థులకు ఎమ్మెల్యే అందజేశారు. అనంతరం ఆహ్వాన కమిటీ సభ్యులు ఎమ్మెల్యేను ఘనంగా సన్మానించారు. ఎమ్మెల్యే కావ్య మాట్లాడుతూ.. కాపు భవన నిర్మాణానికి 25 లక్షల ఆర్థిక సహాయాన్ని అందిస్తానని అలాగే ఎన్నికలకు ముందు ఇచ్చిన మాట ప్రకారం నిర్మాణానికి తన వంతుగా విరాళం ఇచ్చేందుకు సిద్ధంగా ఉన్నానని, మీరు ప్రారంభిస్తే వెంటనే ఆ బాధ్యత నెరవేరుస్తానని కాపు సోదరులకు గుర్తు చేశారు. కాపు సామాజిక సేవాతత్వం, ధైర్యం నిబద్ధతకు ప్రతికని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో కాపు సోదరులు, మహిళలు, యువత అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## బుద్ధ విహారులు పుస్తకా ఆవిష్కరణ



**కావలి, మేజర్‌న్యూస్ :** కావలి పట్టణంలో ఆదివారం బుద్ధ విహార్ ప్రత్యేకమైన కార్యక్రమాన్ని నిర్వహించారు. బొర్రా గోవర్ధన్ రచించిన పుస్తకాలు అయిన ధర్మతేజ, ధర్మ వీణ, బుద్ధ ధర్మసారం, అనే పుస్తకాలను హరిప్రసాద్ బోధి బుద్ధ విహార్ సభ్యులతో, విద్యార్థులతో కలిసి ఘనంగా ఆవిష్కరించారు. అలాగే ప్రసాద్ బోధి విహార్ సభ్యులు, విద్యార్థులు వారిని ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో సంఘ జ్యోతి, పూజల జయప్రకాష్ డాక్టర్ శివప్రసాద్, పూజల మమత, జ్యోతి, కావలి జీవన్ బోధి, విద్యార్థులు పాల్గొన్నారు.

## వెంకటేశ్వరస్వామి ఆలయంలో నిత్యకార్తీక పూజలు





**ఆత్మకూరు, మేజర్‌న్యూస్ :** ఆత్మకూరు పట్టణంలోని కొలగానిసత్రం ఏరియాల్లో ఉన్న శ్రీ వెంకటేశ్వరస్వామి ఆలయంలో కార్తీకమాసం ఆరంభంనాటినుండి నిత్య పూజలు, భక్తుల సందడి, మహిళాభక్తులు దీపాలను వెలిగించడం నిరంతరాయంగా సాగుతోంది, గత నెలలో ఆరంభమైన కార్తీకమాసారంభం నుండి ఆలయ అర్చకులు గౌతంస్వామి ఆధ్వర్యంలో స్వామి, అమ్మవార్లకు ప్రత్యేక పూజలు నిర్వహిస్తుండగా భక్తులు ప్రతినిత్యం అధికారంగా పాల్గొని దర్శించుకుంటున్నారు. మహిళలు పెద్దసంఖ్యలో పాల్గొంటూ దీపాలను ప్రతిరోజూ వెలిగిస్తున్నారు. ఆలయం ఈ కార్తీకమాసంలో శోభాయమానంగా విలసిల్లుతోంది. ఆలయ వ్యవస్థాపకధర్మకర్త, మాజీ శాసనసమండలి సభ్యులు, మాజీ జెడ్పిచైర్మెన్ బొమ్మిరెడ్డి రాఘవేంద్రరెడ్డి పర్యవేక్షణలో ఈ కార్యక్రమాలు సాగుతున్నాయి.

# ఆత్మకూరులో పీ4 అమలుకు ప్రత్యేకంగా కృషిచేస్తున్న ఆర్డీఓ




**ఆత్మకూరు, మేజర్‌న్యూస్ :** ఆత్మకూరు నియోజకవర్గంలో ప్రభుత్వం నూతనంగా రూపొందించిన పీ4 కార్యక్రమం అమలుకు స్థానిక ఆర్డీవో, ఈకార్యక్రమానికి ప్రభుత్వం నోడల్ అధికారిణిగా నియమించిన భూమిరెడ్డి పావని ప్రత్యేకంగా శ్రద్ధ తీసుకొని దృష్టి సారించి కృషిచేస్తున్నారు. ఈ పథకం ద్వారా బంగారు కుటుంబంగా గుర్తించబడిన చెర్లోయడవల్లికి చెందిన గిరిజనులు జ్ఞానమ్మకు మార్గదర్శకుడుగా నాగేశ్వరరావు ఆమె మేకలు కొనుగోలుకు 1లక్ష రూపాయలు అందజేయగా ఆర్డీఓ ఆ కటుంబానికి ఇంటిస్థలం కేటాయించి ఇల్లు మంజూరు చేయించి శంఖుస్థాపనకూడా ఇటీవల చేశారు. ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు విజన్ 2047 ప్రకటించి అందులోభాగంగా పీ4 పథకాన్ని రూపొందించి అమలులోకి తెచ్చిన విషయం విధితమే. ఇందులో

## 5521 మంది గుర్తింపు

భాగంగా దాతలను గుర్తించి మార్గదర్శకులుగా, నిరుపేద కుటుంబాలను గుర్తించి బంగారు కుటుంబంగా నామకరణం గావించిన విషయం తెల్పిందే. అభివృద్ధి, సంక్షేమం, సమస్యల పరిష్కారం, ప్రభుత్వ, పార్టీ కార్యక్రమాలను నూరుశాతం అమలుచేయాలని చర్యలు తీసుకునే రాష్ట్రదేవాదాయ శాఖామాత్యులు ఆనం రామనారాయణరెడ్డి పి4 పథకం కూడా లక్ష్యం మేరకు అమలుచేయాలని భావిస్తూ నియోజకవర్గస్థాయిలో నోడల్ అధికారిణి భూమిరెడ్డి పావని అధ్యక్షతన అన్నిశాఖల అధికారులు, ప్రజాప్రతినిధులు, నాయకులతో ప్రత్యేకంగా సమావేశం నిర్వహించి దిశానిర్ధేశం చేశారు. కాగా తమ విధుల్లో అత్యంత చురుగ్గా, అంకితభావంతో నిబ్ధతతో వ్యవహరించే ఆర్డీవో పావని పీ4 కార్యక్రమ నోడల్ అధికారిణిగా ఈకార్యక్రమాన్ని కూడా మెరుగ్గా అమలుచేయాలని భావిస్తున్నారు. ఆమె ఇటీవల ఆత్మకూరులో నిర్వహించిన మెగా జాబ్‌మేళా కార్యక్రమానికి చైర్మెన్‌గా వ్యవహరించి అత్యంత పటిష్టంగా నిర్వహించడం, దాదాపు 3వేలమందికి ఉద్యోగావకాశాలు లభించడం తెల్సిందే. దాంతో ఇటీవల స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా మంత్రి పొంగూరు నారాయణ, కలెక్టర్ ఆనంద్‌ల చేతుల మీదుగా జిల్లాస్థాయి ఉత్తమ ఆర్డీఓ అవార్డును అందుకున్నారు. ఏ కార్యక్రమాన్నైనా సక్రమంగా లక్ష్యసాధనదిశగా నిర్వహించాలని భావించే యువ అధికారిణి పావని పీ4 కార్యక్రమాన్ని నియోజకవర్గంలో లక్ష్యంకన్నా అధికంగా అమలుచేయాలని భావించి ఆమేరకు కార్యసాధనకు దిగారు. ఆత్మకూరు నియోజకవర్గంలోని ఆత్మకూరు మున్సిపాలిటీ, ఆత్మకూరు, అనంతసాగరం, ఏఎస్‌పేట, సంగం, చేజర్ల, మర్రిపాడు మండలాల్లో ముమ్మరంగా పర్యటించారు. ఆయా మండలాల అధికారులు, ప్రజాప్రతినిధుల సహకారంతో మార్గదర్శకులను, బంగారుకుటుంబాలను గుర్తించి ఎంపికచేశారు. ఆత్మకూరు రూరల్‌మండలంలో 467మంది బంగారు కుటుంబాలను, 102మంది మార్గదర్శకులను, ఆత్మకూరు అర్బన్‌లో 732 బంగారు కుటుంబాలు, 112మంది మార్గదర్శకులు, అనంతసాగరం మండలంలో 697 బంగారు కుటుంబాలు, 11మంది మార్గదర్శకులను, ఏఎస్‌పేట మండలంలో 459 బంగారు కుటుంబాలను, 112మంది మార్గదర్శకులను, చేజర్ల మండలంలో 523బంగారు కుటుంబాలు, 119మంది మార్గదర్శకులను, మర్రిపాడు మండలంలో 956బంగారు కుటుంబాలు, 158మంది మార్గదర్శకులను, సంగం మండలంలో 861బంగారు కుటుంబాలను, 112మంది మార్గదర్శకులను ఎంపికచేశారు. ఆయా నిరుపేదలుగా బంగారు కుటుంబాలను మార్గదర్శకులు దత్తత తీసుకునేలా చర్యలు తీసుకుంటున్నారు. ఆత్మకూరు మండలం చెర్లోయడవల్లిలో నిరుపేద గిరిజనులైన జ్ఞానమ్మ కుటుంబాన్ని నాగేశ్వరరావు అనే దాత దత్తత తీసుకోగా ఆ కుటుంబజీవనోపాధికి నాగేశ్వరరావు ఒక లక్షరూపాయలను ఆర్డీవో పావని చేతులమీదుగా ఆ కుటుంబానికి అందజేయగా వారు మేకలను కొనుగోలు చేసి ఉపాధి ఏర్పరుచుకున్నారు. ఈ సందర్భంగా ఆర్డీఓ పావని మాట్లాడుతూ.. పీ4 కార్యక్రమంలో మార్గదర్శకులుగా ఎంపికైన వారు బంగారు కుటుంబాలను దత్తత తీసుకోవాలని, ఆ కుటుంబీకులకు ప్రభుత్వ సంక్షేమఫలాలు అందుతున్నాయా, లేదంటే వారికి అందేలా సంబంధిత దరఖాస్తులు చేయించి మంజూరు చేయించడం, అవసరమైన ఇంటినివేశనస్థలాలు, గృహాలు మంజూరు చేయించడంతోపాటు వారి జీవనోపాధికి అవసరమైన ఆర్థికసాయమందించడం చేయాలని, పీ4 లక్ష్యం అదేనని ఆమె పేర్కొన్నారు. కేవలం విరాళాలు ఇవ్వడమే కాదని, ఆయా కుటుంబాల స్థితిగతులను పరిశీలించి ప్రభుత్వం ద్వారా అవకాశాలున్నవాటిని అందేలా చూడడం, అవసరమైన స్వయం ఉపాధికి అవకాశాలు చూపడం ఈపథకం లక్ష్యమని, అందువలన ఆర్థిక స్థోమత కలిగిన వారు స్వచ్ఛందంగా మార్గదర్శకులుగా రావాలని, నిరుపేద కుటుంబాలను దత్తత తీసుకోవాలని, తద్వారా పేదరికనిర్మూలన జరగాలని ఆమె పేర్కొన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు లక్ష్యం, రాష్ట్రదేవాదాయ శాఖామంత్రి ఆనం రామనారాయణరెడ్డి ఆశయం అదేనని, అందుకు అధికారులు, ప్రజాప్రతినిధులు, నాయకులు, స్వచ్ఛంద, ప్రజాసంఘాల వారు, ప్రజలు సహకరించి పీ4ను విజయవంతం చేయాలని, తద్వారా పలు కుటుంబాలను దారిద్ర్యరేఖకన్నా పైకి తేవాలని పావని కోరారు. ఆమె పట్టుదల, శ్రద్ధ, చిత్తశుద్ధి గమనిస్తుంటే పీ4 పథకాన్ని లక్ష్యం దిశగా సాగించగలదని పలువురు భావిస్తున్నారు. ఈపథకాన్ని అందరూ స్వచ్ఛందంగా భావించేలా తమవంతుగా ప్రయత్నిస్తున్నామని, పేదకుటుంబాలు వృద్ధిచెందాలన్న ఆశయంగా, సంకల్పంగా కృషి చేస్తున్నామని పావని పేర్కొన్నారు.

# కాలువకు నీటిని విడుదల చేసి రైతులను ఆదుకోవాలని డిమాండ్




**కావలి, మేజర్‌న్యూస్ :** బోగోలు మండలం వైయస్ఆర్‌సీపీ కార్యాలయంలో ఆదివారం రైతు సోదరులతో మండల అధ్యక్షుడు మద్దిబోయిన వీరరఘు పత్రిక విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. అదును దాటిపోతున్న ఇంతవరకు కావలి కాలువకు నీరు విడుదల చేయకపోవటాన్ని తప్పు పడుతూ, రైతులు అధికారులు అధికార పార్టీ నాయకులపై ఆగ్రహం వ్యక్తం చేశారు. అధికారులు వెంటనే స్పందించి కావలి కాలువకు నీటిని విడుదల చేసి రైతులను ఆదుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్సిపి కన్వీనర మద్దిబోయిన వీర రఘుతోపాటు రాష్ట్ర రైతు సంఘం ప్రధాన కార్యదర్శి కతం సురేందర్ రెడ్డి, వైఎస్ఆర్సిపి సీనియర్ నాయకులు సుందరగిరి వారికి సర్పంచ్ ఉప్పాల మాచర్ల, తాళ్లూరు ఎంపీటీసీ సభ్యులు అనిల్ శెట్టి వెంకయ్య, పాపన్న మల్లారెడ్డి, జిల్లా అధికార ప్రతినిధి మేకల శ్రీనివాసులు, ఒట్టూరు మాల్యాద్రి, రైతు నాయకులు పెళ్ళికూరి మోహన్ రెడ్డి, ఎంపీటీసీ సభ్యులు ఏకే సుందర్ రాజ్, నియోజకవర్గం ఎస్సీ సెల్ అధ్యక్షులు ఏ కళ్యాణ కుమార్ ట్రేడ్ యూనియన్ నాయకులు సూరమనేని శ్రీనివాసులు, గోపిశెట్టి వెంకయ్య, తోటపల్లి సాగర్, బత్తల మహేంద్ర, ప్రవీణ్ కుమార్, దేవరకొండ వరుణ్, గుత్తి సుధాకర్, పూతల ప్రసాద్ గంగపట్ల పాపయ్య, రవీంద్ర, పేరం మాల్యాద్రి రెడ్డి, వైసీపీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# పొదలకూరు బీసీ వసతి గృహంలో తల్లిదండ్రుల సమావేశం



**పొదలకూరు, మేజర్‌న్యూస్ :** పట్టణంలోని జెడ్పీ హై స్కూల్ ప్రాంగణంలోని ప్రభుత్వ బీసీ వసతి గృహం, బీసీ కళాశాల వసతి గృహాల్లో ఆదివారం జిల్లా సంక్షేమ అధికారి ఆదేశాల మేరకు వసతి గృహ సంక్షేమ అధికారి సుధారాణి అధ్యక్షతన తల్లిదండ్రుల సమావేశం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా నెల్లూరు డివిజన్ సహాయ వెనుకబడిన తరగతుల సంక్షేమ అధికారిణి ఈ సమావేశంలో విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొని పిల్లలకు ప్రభుత్వం అందిస్తున్న సౌకర్యాలు, వారి చదువు, ఆరోగ్యం గురించి చర్చించారు. విద్యార్థులకు తల్లి దండ్రులే తొలిగురువులన్నారు. వారి అభ్యున్నతికి ప్రత్యేకశ్రద్ధ తీసుకోవాలన్నారు. పిల్లలపై విద్యాపరంగా ఒత్తిడి పెంచకుండా, వారికి ఇష్టమైన చదువును ఎంచుకునేలా ప్రోత్సహించడ ఎలా అనే విషయాలను వివరించారు. వ్యక్తి గత పరిశుభ్రతపై అవగాహన కల్పించారు. సంక్షేమ అధికారిణి ప్రభుత్వం అందిస్తున్న సౌకర్యాలను వివరించారు. ఈ కార్యక్రమంలో ఏఎన్ఎం అరుణ, ఆశా వర్కర్ లక్ష్మీనరసమ్మ, ట్యూటర్లు పాల్గొన్నారు.

## శాలివాహన కుమ్మరి సర్వసభ్య సమావేశం



**కావలి, మేజర్‌న్యూస్ :** కావలి మండలం, కొండ బిట్రగుంట శ్రీ ప్రసన్న వెంకటేశ్వర స్వామి దేవస్థానం సన్నిధిలో ఆదివారం శాలివాహన కుమ్మరి సర్వసభ్య సమావేశాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విజయవాడ ఐలాపురం వెంకయ్య కుమారుడు భాస్కర్ శ్రీనివాస్ పాల్గొన్నారు. జిల్లాలో ఉన్న శాలివాహన కుమ్మరి నాయకులు హాజరై సర్వసభ్య సమావేశాన్ని నిర్వహించారు. అనంతరం ఐలాపురం భాస్కర్ శ్రీనివాస్ మాట్లాడుతూ.. అందరం రాజకీయాలకు అతీతంగా కలిసికట్టుగా ఉండి రాష్ట్రంలో జరుగుతున్న రాజకీయ పరిణామాలను దృష్టిలో పెట్టుకొని మనం ముందుకు పోవాలని జీవించిన కొంతకాలము ఏదో కొంత సహాయం చేసి ప్రజలకు అందుబాటులో ఉండి ప్రతి ఒక్కరు కూడా సమాజ సేవ కృషి చేయాలని అలాగే శాలివాహన కుమ్మరి ఎవరికైనా ఆపదలు సాయం కావాలంటే కమిటీ సభ్యులు తెలిపితే సహాయం అందించగలరని తెలిపారు. అనంతరం కార్తిక వనభోజనా మహోత్సవ కార్యక్రమంలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నాయకులు నరసయ్య, పెళ్లూరు శ్రీనివాసులు, వెంకటేశ్వర్లు, గుడ్లూరు మాల్యాద్రి, చిన్న పుల్లయ్య, ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## మురుగు కాలువల పూడికతీత



**వింజమూరు, మేజర్‌న్యూస్ :** వింజమూరు పంచాయతీ పరిధిలోని అశోక్ నగర్ నందు మురుగు కాలువల పూడికతీత కార్యక్రమాన్ని సర్పంచ్ ఎం.సుజనా జరుగుతున్న పనులను పరిశీలించారు. ప్రస్తుత సీజన్లో వచ్చే వ్యాధుల నుండి ప్రజలను కాపాడేందుకు డ్రైనేజీలోని మురుగును తొలగించి నీరు సాఫీగా వెళ్లేందుకు చర్యలు చేపడుతున్నామన్నారు.

# ఆరుమంది మృతుల కుటుంబాలకు కంచి ఆర్థికసాయం





**ఆత్మకూరు, మేజర్‌న్యూస్ :** ఆత్మకూరులో ఇటీవల మృతిచెందిన ఆరుమంది కుటుంబాల వారికి శనివారం నిత్యాన్నదాత, శ్రీసాంబశివ చారిటబుల్‌ట్రస్ట్ చైర్మెన్ కంచి పరమేశ్వరరెడ్డి 10వేల రూపాయలవంతున 60వేల రూపాయలను అందజేశారు. ఆయన ఆయా కుటుంబాల వద్దకు వెళ్ళి పరామర్శించి తమవంతుగా 10వేల రూపాయలవంతున ఆర్థికసాయమందించారు. రెండేళ్ళక్రితం ఆత్మకూరులోని జిల్లా ప్రభుత్వ వైద్యశాలలో ఔట్‌పేషెంట్లు, వారి సహాయకులు, ఇన్‌పేషెంట్ల సహాయకులు దాదాపు ఆరేడు వందల మందికి ప్రతినిత్యం ఉచితంగా అత్యంత రుచికరమైన భోజనాన్ని సమకూరుస్తున్న పరమేశ్వరరెడ్డి ఈ కార్యక్రమాన్ని ఆజన్మాంతం నిర్విరామంగా కొనసాగిస్తామని ప్రకటించి అందుకుగాను హాస్పిటల్ ప్రాంగణంలో దాదాపు 65లక్షల రూపాయలతో భవనం కూడా స్వంతనిధులతో నిర్మించారు. దాంతోపాటు ఆయన సామాజిక సేవా కార్యక్రమాలు తమ స్వంత గడ్డపై అందించాలని ఆత్మకూరు మున్సిపల్‌పరిధిలో ఎవరు మృతిచెందినా ఆ కుటుంబానికి 10వేలరూపాయలవంతున స్వంత నిధులు అందించేలా ఏడాదిన్నరక్రితం ప్రారంభించి కొనసాగిస్తున్నారు. ఆయన స్వంత నిధులతోనే ఒక కైలాసరథయాత్రావాహనాన్ని, నాలుగు శవశీతలపేటికలను కూడా సమకూర్చారు. నిత్యం జనాలు ఇబ్బంది పడుతున్న దృష్ట్యా ఆత్మకూరు పట్టణంలోని మున్సిపల్ బస్టాండువద్ద, నెల్లూరు-ముంబాయి జాతీయరహదారిపై నెల్లూరుపాళెం కూడలి వద్ద తాగునీటిసరఫరా కేంద్రాలను ఏర్పాటు చేశారు. దాంతోపాటు ఆత్మకూరు పరిధిలో గిరిజనులు వివాహం చేసుకునే సమయంలో దంపతులకు నూతన దుస్తులు, వధువుకు 10వేల రూపాయలనగదు అందించేలా గిరిజన వివాహ కానుక అనే కార్యక్రమాన్ని కూడా ఇటీవల ప్రారంభించారు. శనివారం ఇటీవల మృతిచెందిన 1వవార్డుపరిధిలోని మొలతాటి వెంకటస్వామి కుటుంబాన్ని, 3వవార్డుపరిధిలో నలిశెట్టి మహేష్ కుటుంబాన్ని, 10వవార్డు పరిధిలోని షేక్ మున్నా కుటుంబాన్ని, 12వవార్డు పరిధిలోని కోడూరు రామయ్యకుటుంబాన్ని, 13వవార్డుపరిధిలోని ఆళ్ళ చెన్నకేశవులు కుటుంబాన్ని, 20వవార్డుపరిధిలోని షేక్ మహబూబీ కుటుంబాన్ని కంచి పరమేశ్వరరెడ్డి పరామర్శించి ఆ కుటుంబాలకు 10వేల రూపాయల వంతున ఆర్థికసాయాన్ని అందజేశారు. కంచి పరమేశ్వరరెడ్డి అందిస్తున్న సామాజికసేవలు అమోఘం, అత్యంత ప్రయోజనకరం, అభినందనీయం అని సర్వత్రా కొనియాడుతున్నారు. ఆర్థికసాయమందుకున్న మృతుల కుటుంబాలవారు పరమేశ్వరెడ్డి సేవానిరతిని కొనియాడి ఆయనకు ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు. ఈకార్యక్రమంలో టస్ట్ ప్రతినిధులు అచ్చోలు నరశింహారెడ్డి, మల్లవరపు జయేంద్ర ప్రసాద్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## గ్రంధాలయోద్యమ నాయకులు చిరస్మరణీయులు



**ఆత్మకూరు, మేజర్‌న్యూస్ :** గ్రంధాలయోద్యమ నాయకులు చిరస్మరణీయులని, వారి కృషితో నేడు గ్రంధాలయాలు విస్తరించి సమాజంలో అన్ని వర్గాలకు అత్యంత ప్రయోజనకరంగా ఉన్నాయని ఆత్మకూరు శాఖా గ్రంధాలయభాంఢాగారి ఓంకారం శ్రీనివాసరాజు పేర్కొన్నారు. 58వ జాతీయ గ్రంధాలయ వారోత్సవాల్లో భాగంగా మూడవరోజైన ఆదివారం గ్రంధాలయోద్యమ నాయకులు అయ్యంకి వెంకటరమణయ్య, ఎస్ఆర్ రంగనాధన్‌ల చిత్రపటాలకు శ్రీనివాసరాజు, అతిధిగా పాల్గొన్న విశ్రాంత గ్రంధబాంఢాగారి ఏ.గోవిందరెడ్డిలు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా అందరికీ అవసరమైన విజ్ఞానం, ప్రముఖుల జీవితవిశేషాలు, వార్తల వివరాలు తెలియజేయాలన్న లక్ష్యంగా వారు గ్రంధాలయాలను స్థాపించి ఉద్యమంగా విస్తరింపజేశారని శ్రీనివాసరాజు, గోవిందరెడ్డిలు పేర్కొన్నారు. అయ్యంకి వెంకటరమణయ్య, ఎస్ఆర్ రంగనాధన్‌ల జీవిత విశేషాలను, గ్రంధాయల ఉద్యమాన్ని గురించి వారు వివరించారు. గ్రంధాలయాల ఏర్పాటుకు వారు చేసిన కృషిని వివరించారు. కార్యక్రమంలో నాణేల సేకరణకర్త ఎండీ వాయిజ్, గ్రంధాలయ పాఠకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## పచ్చదనం, పారిశుద్ధ్యం అందరి లక్ష్యం కావాలి : సీడీపీఓ



**ఆత్మకూరు, మేజర్‌న్యూస్ :** స్వర్ణాంధ్ర, స్వచ్ఛాంధ్ర అందరి సంకల్పం కావాలని, పచ్చదనం, పారిశుధ్యం సమాజంలో అందరి లక్ష్యంగా భావించాలని ఆత్మకూరు ఐసీడీఎస్ సీడీపీఓ పి.సునీలత పేర్కొన్నారు. శనివారం ప్రతినెలా 3వశనివారంలాగా ఈదపా కూడా తమ కార్యాలయ ఆవరణలో స్వర్ణాంధ్ర, స్వచ్ఛాంధ్ర కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో భాగంగా ఆమె ఆధ్వర్యంలో ఐసిడిస్ సూపర్‌వైజర్లు, అంగన్‌వాడీ కార్యకర్తలు ఆవరణను శుభ్రం చేశారు. కంపచెట్లను తొలగించారు. అనంతరం వారు మొక్కలు నాటారు. ఈసందర్భంగా సునీలత మాట్లాడుతూ.. ప్రభుత్వ పిలుపుమేరకు స్వర్ణాంధ్ర -స్వచ్ఛాంధ్ర కార్యక్రమాన్ని సమాజంలో అన్నివర్గాల వారు అనుసరించాలని, అమలుచేసేందుకు తమవంతుగా స్వచ్ఛందంగా కృషి చేయాలని పేర్కొన్నారు. అందరూ వ్యక్తిగత, పరిసరాల పరిశుభ్రత పాటించాలని, అవకాశం ఉన్నచోట్లంతా విరివిగా మొక్కలు నాటాలని, వాటిని పెంచిపోషించి పర్యావరణ పరిరక్షణకు తమవంతుగా కృషిచేయాలని సునీలత పేర్కొన్నారు. ప్రజారోగ్యపరిరక్షణ, పరిసరాల పరిశుభ్రతతో అందరికీ ఆరోగ్యం, మొక్కలు నాటిపెంచడంద్వారా ఆహ్లాదం, పర్యావరణ పరిరక్షణ లభిస్తాయని ఆమె పేర్కొంటూ ప్రభుత్వం దీర్ఘకాలిక యోచనతో ఇచ్చిన పిలుపును అందరూ ఆచరించాలని సునీలత అభిప్రాయపడ్డారు. ఈ కార్యక్రమంలో ఐసిడిఎస్ సూపర్‌వైజర్లు జి.కస్తూరి, డి.శ్రీదేవి, పలువురు అంగన్‌వాడీ కార్యకర్తలు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఆత్మకూరులో భరించలేని కోతుల బెడద

**ఆత్మకూరు, మేజర్‌న్యూస్ :** ఆత్మకూరు పట్టణంలోని వివిద ప్రాంతాల్లో కోతులబెడద తీవ్రంగా ఉంటూ జనాలు మరింతగా ఇబ్బందిపడుతున్నారు. ప్రధానంగా జెఆర్‌పేట, కొలగానిసత్రం ఏరియాల్లో కోతులు అధికంగా ఉంటూ నానా భీభత్సం సృష్టిస్తున్నాయి. ఇళ్ళలో దూరి వస్తువులను ఛిన్నాబిన్నం చేయడం, ఆహారపదార్థాలు, తినుబండారాలను ఎత్తుకెళ్ళడం, విద్యుత్, డిష్ వైర్లను ఛిన్నాభిన్నం చేస్తుండడంతో జనాలు తీవ్రంగా ఇబ్బందిపడుతున్నారు. ఈకోతుల సంచారంతో చిన్నారులు భయాందోళనకు గురవుతున్నారు. ఎన్నిమార్లు అధికారులకు విన్నవించినా అధికారులు పట్టించుకోవడం లేదని జనాలు వాపోతున్నారు. కోతులు ఇళ్ళలో నానాభీభత్సం చేస్తూ నష్టపరుస్తూ ఉంటాయి. సమీపంలోని చెట్లమీద ఉంటూ ఎప్పుడుపడితే అప్పుడు వైర్లమీద వ్రేలాడుతూ ఉండడం, ఇళ్ళలోకి జనాలమద్యనుండే వెళ్ళి దూరుతుండడంతో అత్యంత ఇబ్బందికరంగా ఉంటోంది. దుకాణాల వద్ద కూడా ఈకోతులు పండ్లు, కూరగాయలు, సరుకులు తదితరాలను ఎత్తుకెళుతూ నష్టపరుస్తున్నాయి. వాటిని ఏమాత్రం అదిలించినా పైకిదూకేలా భయపెడుతుంటాయి. ఈపరిస్థితిని అధికారులు గమనించి తగు చర్యలు తీసుకోవాలని సర్వత్రా కోరుతున్నారు.

# ఆత్మకూరులో బృహత్తర త్రాగునీటి పధకానికి మహత్తర పురోగతి



- నిధులు సాదించిన మంత్రి ఆనం
- త్వరలో పనులు ప్రారంభం

**ఆత్మకూరు, మేజర్‌న్యూస్ :** ఆత్మకూరులో గతంలో రాష్ట్ర ఆర్థికశాఖామంత్రిగా ఉన్న ఆనం రామనారాయణరెడ్డి సాధించిన బృహత్తర త్రాగునీటి పధకానికి ఆనం చొరవతో మరింతగా పురోగతి రానుంది. త్వరలో అమృతధార2 ద్వారా 9.2కోట్ల రూపాయలు నిధులతో పనులు ప్రారంభం కానున్నాయి. ఆత్మకూరు పట్టణంలో దశాబ్దాల తరబడి వారానికి ఒకరోజే త్రాగునీరు అందించే పరిస్థితి ఉండేది. 2012లో అప్పటి ఆత్మకూరు శాసనసభ్యులు, రాష్ట్ర మున్సిపల్ శాఖ మంత్రి ఆనం రామనారాయణరెడ్డి పరిస్థితిని గమనించి ఆత్మకూరును మున్సిపాలిటీగా అప్‌గ్రేడ్ చేయించారు. అనంతరం రామనారాయణరెడ్డి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌కు ఆర్థికశాఖామంత్రిగా బాధ్యతలు స్వీకరించారు. ఆత్మకూరు నియోజకవర్గానికి దాదాపు 2500 కోట్ల రూపాయలతో అనేక హాస్పిటల్స్, విద్యాసంస్థలు, సాంకేతికవిద్యాసంస్థలు, రోడ్లు, భవనాలు, వంతెనలు తదితర అభివృద్ధి కార్యక్రమాలకు నిధులు మంజూరు చేయించారు. అప్పట్లో ఆత్మకూరులో శాశ్వతతాగునీటిని అందించే లక్ష్యంగా రామనారాయణరెడ్డి 65.70కోట్ల రూపాయలతో అతిపెద్ద త్రాగునీటిపధకాన్ని మంజూరు చేయించారు. ఆత్మకూరులో పెద్ద వాటర్‌ప్లాంటు నిర్మించేలా, సోమశిలలో ప్రాజెక్టువద్ద నుండి ఆత్మకూరులో ప్లాంటుకు తాగునీరు చేరేలా 2103లో మంత్రులు ఆనం రామనారాయణరెడ్డి, ఎన్.రఘువీరారెడ్డి, పితాని సత్యనారాయణ, మానుగుంట మహీధర్‌రెడ్డిలు శంఖుస్థాపనగావించారు. పనులు పూర్తయ్యాక 2016లో అప్పటి మంత్రులు పొంగూరు నారాయణ, సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి, అమర్నాధరెడ్డిలు ప్రారంభించారు. ప్రతి నిత్యం సోమశిల ప్రాజెక్టునుండి 50లక్షల లీటర్ల నీరు ఆత్మకూరు ప్లాంటుకు చేరుతుంది. ఇక్కడ వివిద సాంకేతిక విధానాలతో ఆలమ్, క్లోరిన్‌లు కలిపి ఆనీటిని శుద్ధిచేస్తారు. అనంతరం ఆ నీటిని మున్సిపల్ పరిధిలోని 11 ఓవర్‌హెడ్‌ట్యాంకులకు పంపుతారు. ఆ ట్యాంకులనుండి కొళాయిల ద్వారా ప్రజలకు తాగునీటిని సరఫరాచేస్తుంటారు. కాగా 9నెలల క్రితం ఆత్మకూరు శాసనసభ్యులుగా ఎన్నికై రాష్ట్ర దేవాదాయశాఖా మంత్రిగా బాధ్యతలు స్వీకరించిన ఆనం రామనారాయణరెడ్డి ఆత్మకూరులో ప్రజలకు రెండురోజులకు ఒకదపానే తాగునీటిని సరఫరాచేస్తున్నారని గమనించారు.



వెంటనే అధికారులతో సమీక్ష జరిపి ప్రతిరోజూ అందరికీ సమృద్ధిగా తాగునీరందించేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. దాంతోపాటు మంత్రి ఆనం ఇక్కడ తాగునీటి పరిస్థితిని మంత్రి పొంగూరు నారాయణ దృష్టికి తీసుకెళ్లగా అమృతద్వారా 9.2కోట్ల రూపాయల మంజూరుకు హామీ ఇచ్చారు. త్వరలోనే ఈపనులకు శ్రీకారం చుట్టాలని మంత్రి రామనారాయణరెడ్డి చర్యలు తీసుకుంటున్నారు. ఈ 9.2కోట్లనిధులతో ఇక్కడున్న బృహత్తర తాగునీటిపధకం మరింతగా స్థాయిపెంచుకొని మున్సిపల్ పరిధిలోని అందరికీ ప్రతినిత్యం సమృద్ధిగా తాగునీరు అందగలదని, ఆనం అంటేనే అభివృద్ధి కదా అని సర్వత్రా వ్యాఖ్యానిస్తూ సంబరపడుతున్నారు.



### కావలి ఎడవల్లిలో..

# మొక్కలు నాటే కార్యక్రమం

**అనుమసముద్రంపేట, మేజర్‌న్యూస్ :** ఏఎస్ పేట మండలం కావలి ఎడవల్లి గ్రామంలో ఆదివారం మొక్కలు నాటే కార్యక్రమం నిర్వహించారు. చిరమణ గ్రామానికి చెందిన దివంగత కంచర్ల శేషయ్య నాయుడు మెమోరియల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో నిర్వాహకులు యు.అంకయ్య నాయుడు 200 మొక్కలను అందజేశారు. ఈ మొక్కలను స్థానిక టీడీపీ నాయకులు జిల్లా మాజీ యువత అధ్యక్షులు ఏలూరు మాల్యాద్రి నాయుడు గ్రామ సర్పంచ్ ధనమ్మ పంచాయతీ వార్డు సభ్యులు, కంచర్ల సురేంద్ర మొక్కలు నాటించారు కలిగిరి- సంగం రోడ్డు నుంచి గ్రామం వరకు మొక్కలు నాటడం జరిగిందని మాల్యాద్రి నాయుడు తెలిపారు.








# వైభవంగా పార్వతీ పరమేశ్వరుల కల్యాణ మహోత్సవం





**నెల్లూరు కల్చరల్, మేజర్‌న్యూస్ :** నెల్లూరు మూలాపేటలో వెలసియున్న శ్రీ భువనేశ్వరి సమేత శ్రీ మూలస్థానేశ్వర స్వామి వారి దేవస్థానంలో ఆదివారం రాత్రి శివపార్వతుల కల్యాణ మహోత్సవం కన్నులపండువగా జరిగింది. కార్తీక మాసంలో భాగంగా జరిగే ఈ దివ్య కళ్యాణాన్ని తిలకించడానికి అనేక మంది భక్తులు తరలివచ్చారు. వేద పండితులు, అర్చక స్వాముల పర్యవేక్షణలో వేద మంత్రోచ్చారణల మధ్య కళ్యాణం నిర్వహించారు. ఉత్సవ మూర్తులైన పార్వతీ పరమేశ్వరులను వివిధ రకాల పట్టు వస్త్రాలు, విలువైన ఆభరణాలు, రంగురంగుల పుష్పమాలికలతో అలంకరించారు. కల్యాణ వేదిక దివ్య కాంతులతో, ఆధ్యాత్మిక శోభతో ప్రకాశించింది. మేళతాళాలు, మంగళవాయిద్యాలు, భక్తుల శివనామస్మరణ మధ్య శివయ్య, పార్వతీ దేవి మెడలో మాంగల్యాన్ని ధరించారు. ఈ శుభఘట్టాన్ని తిలకించిన భక్తజనం 'హర హర మహాదేవ' అంటూ భక్తి పారవశ్యంలో మునిగిపోయారు. శివపార్వతుల కల్యాణాన్ని జగత్కల్యాణంగా భావిస్తారు. ఈ వివాహ మహోత్సవం లోకంలో అన్యోన్యత, శాంతి, శ్రేయస్సును తీసుకువస్తుందని భక్తుల విశ్వాసం. ఈ దివ్య కళ్యాణాన్ని వీక్షించిన భక్తులకు సకల శుభాలు, సంతోషం, పుత్ర సంతానం, కార్యసిద్ధి కలుగుతాయని పండితులు తెలిపారు. ఆలయ నిర్వాహకులు, దాతల సహకారంతో కళ్యాణం అనంతరం భక్తులందరికీ తీర్థ ప్రసాదాలు అందచేశారు. ఈ దివ్య ఘట్టం ద్వారా భక్తులు ఆది దంపతుల ఆశీస్సులు అందుకున్నారని ఆలయ సహాయ కమిషనర్ కార్యనిర్వహణాధికారి అర్వ భూమి వెంకట శ్రీనివాసులురెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమానికి ఉభయకర్తలుగా మోదెం సత్యనారాయణ గుప్తా, పూర్ణిమ వ్యవహరించారు.

# మూలస్థానేశ్వరునికి సహస్ర శంఖాభిషేకం





**నెల్లూరు కల్చరల్, మేజర్‌న్యూస్ :** నెల్లూరు నగరంలోని మూలాపేటలో వెలసియున్న శ్రీ భువనేశ్వరి సమేత శ్రీ మూలస్థానేశ్వర స్వామి వారి దేవస్థానంలో కార్తీకమాసం సందర్భంగా ఆదివారం ఉదయం సహస్ర శంఖాభిషేకం, 1008 శంఖములతో అత్యంత వైభవంగా శ్రీ స్వామి వారికి అభిషేకం జరిగింది. ఈ వేదు కను తిలకించేందుకు భక్తులు విశేషంగా తరలి వచ్చారు. అభిషేకానంతరం భక్తులకు స్వామి వారి తీర్థ ప్రసాదాలు అందచేశారని కార్యనిర్వ హణాధికారి అర్వభూమి వెంకట శ్రీనివాసులురెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆలయ కార్యనిర్వహణాధికారి, అర్చకులు, భక్తులు తదితరులు పాల్గొని స్వామి వారిని దర్శించారు. ఈ కార్యక్రమానికి ఉభయకర్తలుగా పోతిరెడ్డి చంద్రశేఖర్ రెడ్డి, మాలిని దంపతులు, ఈదురు రామ్మోహన్ రెడ్డి, సుప్రియ దంపతులు వ్యవహరించారు.

# రహదారి సౌకర్యం కల్పించండి



**వింజమూరు, మేజర్‌న్యూస్ :** వింజమూరు మండలం వన్నూరప్పపాలెం గ్రామానికి రహదారి సౌకర్యం కల్పించాలని ఆ గ్రామస్తులు కోరుకుంటున్నారు వింజమూరు గొట్టి గుండాల ప్రధాన రహదారులకి రావడానికి ఎంతో ఇబ్బందికరంగా ఉందని గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు గతంలో ఉన్న రోడ్డుకు ఇటీవల కాలంలో క్వారీ డస్టుతో గుంతలను పూడ్చారు. అయినా అందులో ఉన్న రాళ్లన్నీ కూడా తేలి వాహనాలు నడిచేందుకు ఇబ్బందికరంగా ఉందని ఎప్పుడు ఎక్కడ వాహన స్కిడ్ అవుతుందని భయంగా నడపాల్సి వస్తుందని అభిప్రాయపడుతున్నారు సుమారు రెండు కిలోమీటర్ల దూరం ఉన్న ఈ రహదారిని ఏర్పాటు చేసినట్లయితే గ్రామస్తులకు ఎంతో సౌకర్యవంతంగా ఉంటుందని కనుక సంబంధిత అధికారులు పరిశీలించి ఈ గ్రామ ప్రజల సమస్యను పరిష్కరించేందుకు కృషి చేయగలరని వేడుకుంటున్నారు.

# ఎంఐఎస్ కోఆర్డినేటర్స్ యూనియన్ ఏర్పాటు



**ముత్తుకూరు, మేజర్‌న్యూస్ :** జిల్లాస్థాయిలో విద్యాశాఖ సమగ్ర శిక్షలో పనిచేస్తున్న ఎంఐఎస్ కోఆర్డినేటర్లు నూతనంగా కార్యవర్గ కమిటీని ఎన్నుకున్నారు. ఆదివారం కమిటీ ఎన్నిక జరిగింది. ముత్తుకూరు పరిధిలో పనిచేస్తున్న సుబ్రహ్మణ్యం జిల్లా ఎంఐఎస్ కోఆర్డినేటర్స్ కార్యవర్గానికి అధక్షుడిగా నియామక కావడం జరిగింది. ఏకగ్రీవంగా ఎన్నిక కావడం జరిగింది. నెల్లూరుకు చెందిన నరేష్ ప్రధాన కార్యదర్శి, కలిగిరి మండ లంకు చెందిన మల్లికార్జున్ కోశాధికారిగా నియామకం కాగా మరి కొంత మంది సభ్యులుగా నియామకం చేయడం జరిగిందని జిల్లా అధ్యక్షులు పేర్కొన్నారు. అనంతరం జిల్లా అధ్యక్షులు **మేజర్‌న్యూస్** తో మాట్లాడారు. జిల్లా స్థాయిలో సమస్యలు పట్ల కార్యవర్గ సభ్యులతో చర్చించి సమస్యలు పరిష్కారానికి ప్రయత్నం చేస్తామని ఆయన తెలియజేశారు.

### వైసీపీ కార్యాలయం ధ్వంసం చేసి ఘటనపై

# నేడు నిరసన

**నెల్లూరు రూరల్, మేజర్‌న్యూస్ :** మాజీ మంత్రి, ఉమ్మడి నెల్లూరు జిల్లా వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు డాక్టర్ కాకాణి గోవర్ధన్ రెడ్డి, నెల్లూరు రూరల్ నియోజకవర్గ సమన్వయకర్త ఆనం విజయకుమార్ రెడ్డి ఆధ్వర్యంలో శ్రీసత్యసాయి జిల్లాలో స్వయాన ముఖ్యమంత్రి చంద్రబాబు బావమరిది అయిన నందమూరి బాలకృష్ణ ప్రాతినిధ్యం వహిస్తున్న హిందూపురం నియోజకవర్గంలో 15వ తేదీన వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ



కార్యాలయాన్ని, ఫర్నిచర్ ధ్వంసం చేసి విధ్వంసం సృష్టించడం, ఈరోజు అక్కడికి వెళుతున్న నాయకులను హౌస్ అరెస్టు చేసి నిర్బంధించడం ప్రజాస్వామ్యంలో అత్యంత చీకటి రోజుగా భావిస్తూ సోమవారం ఉదయం గం.10:00లకు నెల్లూరు నగరంలోని వీఆర్‌సీ సెంటర్ వద్ద గల డా. బీఆర్ అంబేద్కర్ విగ్రహం దగ్గర నిరసన కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగింది. కావున ఈ కార్యక్రమానికి నెల్లూరు రూరల్ నియోజకవర్గ వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తప్పనిసరిగా హాజరు కావాల్సిందిగా విజ్ఞప్తి చేశారు.